

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
బుధవారం 11, నవంబర్ 2026

దేశం గర్వించదగిన మహోన్నతుడు

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

డీసీసీ ఖమ్మం జిల్లా ఛీఫ్ నూతి సత్యనారాయణ గౌడ్ కితాబు

వనం నాగయ్య, కెరటం న్యూస్

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారతరత్న, భారతదేశ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి వర్యులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ శ్రేణులతో కలిసి స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు అలంకరించి, ఘన నివాళులు అర్పించి నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 138వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతిసత్యనారాయణ గౌడ్ అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ఆసిఫ్ అలీ,రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి యశ్వంత్, జిల్లా కాంగ్రెస్ కమిటీ, కార్పొరేషన్ కమిటీ సభ్యులు మరియు శ్రేణులతో కలిసి స్వర్గీయ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రముఖస్వాతంత్ర్య సమరయోధులుగా, భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా మరియు ఇస్లామిక్ వేదాంతవేత్తగా సుపరిచితులని అన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ 1912 లో అల్ – హిలాల్ మరియు అల్ బలాల్ అనే పత్రికలను స్థాపించి ప్రజల్లో స్వాతంత్ర్య భావాలను రగిల్చినారని ఆ తర్వాత 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరి, 1923 లో డిల్లీలో జరిగిన ప్రత్యేక కాంగ్రెస్ సదస్సుకు అధ్యక్షుడిగా అతి పిన్న వయస్సులో ఎన్నికయ్యారని, 1940 నుండి 1946 వరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారని, సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని సుమారు 10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారని అనంతరం1947 ఆగస్టు 15 నుండి 1858 ఫిబ్రవరి 22 న మరణించే వరకు భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాలు సేవలు అందించారని దేశంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకే షన్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ వంటి సంస్థలను మరియు ఖరగ్ పూర్ ఐఐటిని స్థాపిం చడం కీలక పాత్ర పోషించి సేవలు అందించారని భారత దేశంలో భావి తరాలకు అత్యున్నత విద్య అందించటానికి బంగారు బాటలు వేశారని వారి సేవలను కొనియాడుతూ వారి ఆశయసాధనకు కృషి చేయాలని మనం అందరం వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయా లను కొనసాగించటమే మనం వారికిచ్చే నిజమైన ఘన నివాళులు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారా యణ గౌడ్ అన్నారు. ఈ కార్యక్ర మంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్, నాగటి చంద్ర శేఖర్, జిల్లా ఓబీసీ సెల్ ఉపా ధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, వేల్పుల మురళి, కిలారు వెంకట రమణ, భూక్యా సురేష్ నాయక్, పుల్లారావు, నాగరాజు, నగర కాంగ్రెస్ నాయకులు ఫజల్, ధోన్ వాన్ వెంకట్రావు నాయక్, పోతగాని రమణ, జాని వినయ్, పంది రాజుగౌడ్, రేఖా భార్గవి, అన్నపూర్ణ, రమా, పాల్గొన్నారు.





కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జాప్యంపై

బీజేపీ ఆగ్రహం

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని మున్నేరు వాగుపై నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులను బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండున్నర సంవత్స రాలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తికాకపోవడం వల్ల ప్రజలు, వాహన దారులు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఇంజనీర్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి సమీపంలోని ఇళ్లలోకి దుమ్ము, ధూళి చేర కుండా తగిన నియంత్రణ చర్యలు తీసుకో వాలని, ట్రాఫిక్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. అధికారుల పర్యవేక్షణ లోపాలు, నిర్మాణ జాప్యాన్ని వెంటనే సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుబ్బారావు, డోకుపర్తి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు రవి రాథోడ్, రాష్ట్ర మోర్చా ఉపాధ్యక్షులు శ్యామ్ రాథోడ్, అనిత, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, కోశాధికారి కొనతం లక్ష్మీనారాయణ, ఆఫీస్ సెక్రటరీ రవి గౌడ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి కందుల శ్రీకృష్ణ, మోర్చా అధ్యక్షులు ఆర్.వి.ఎస్. యాదవ్, నరుకుల వెంకటేశ్వర్లు, రీగల్ ప్రతాప్, శాసనాల సాయిరాం, ఈదుల వీరభద్రం, వీరభద్ర ప్రసాద్, శ్రీలక్ష్మి, రెడ్డి వెంకటరమణ నాయకులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కారేపల్లి, కెరటం న్యూస్

కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేసి పేకాట రాయుళ్ల ఆట కట్టించారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వి. రమేష్ రెండో రోజే పేకాట స్థావరంపై దాడి చేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం గ్రామ శివారులో సుమారు ఎనిమిది మంది పేకాట ఆడుతున్నట్లు గుర్తించిన పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. పోలీసుల రాకను గమనించిన ఆరుగురు వ్యక్తులు అక్కడి నుంచి పరారవగా, ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ దాడిలో రూ.13 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిఘా పెంచడంతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిలో ఆందోళన మొదలైంది. నూతన ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన వెంటనే పేకాట స్థావరంపై దాడి చేయడం పట్ల స్థానికంగా చర్చ జరుగుతోంది.